మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

అధికారుల సమన్వయంతో ..

నడుస్తున్న నాటకం..!

వాళ్లకు అవసరమైతే అధికారులు రాత్రికి రాత్రికే ఆర్డర్స్ మార్చవచ్చా...?

గుట్టు రట్టు చేసిన వార్త కథనానికి స్పందించిన కలెక్టర్

ఉద్యోగం ఒకరిది.. విధులు మరొకరిది

ఆర్‌అండ్‌బిలో ఆఫీస్ సబార్డినేట్ నివేదిక ఇవ్వాలని అధికారులపై ఫైర్

శాఖలో జరుగుతున్న విషయాలు పొక్కు పోకుండా కొందరు అధికారులు లోలోపల మంతనాలు

వనపర్తి ప్రతినిధి మే 2 ప్రభాతవార్త: రహదారులు, భవనాల శాఖలో జరుగుతున్న తతంగాలను వెలికితీస్తూ అక్రమార్గంగా విధుల నిర్వహణ శీర్షికను వార్త ప్రచురించింది. ఈ మేరకు వార్తను రహదారులు భవనాల శాఖ అధికారులు చూసి నోటి మీద వేలేసుకుకున్నారు. రహదారులు, భవనాల శాఖలో ఉన్నతాధికారులు ఆఫీస్ సబార్డినేట్ ను అవసరమైన ప్పుడు ఒకలా అవసరం తీరిన మరొ కలా అన్నచందంగా కొన్ని ఏండ్ల పాటు ఉద్యోగం భర్త ది , విధులు నిర్వహణ భార్యది ఈ వ్యవహారం అంతా డిప్యూటీ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఉన్నత అధికారి పర్యవేక్షణలో నడిచింది. జరుగుతున్న తతం గాన్ని వార్త జర్నలిస్టు సంబంధిత అధికారి ముందు కూర్చుని ఇలా ఎలా జరుగుతుందని ప్రశ్నించగా ? ఆయన దాటివేసి ధోరణి అవలంబించారు. నాకు ఏమి తెలియదు అంటూ దాటి వేస్తున్న వైఖరిని చాలా మంది తప్పు పడుతున్నారు. చాలా రోజులుగా ఉద్యోగం చేసి వ్యక్తి హైదరాబాదులో రియల్ ఎస్టేట్ గా వ్యవహరిస్తున్నారు. ఆయన ఉద్యోగాన్ని భార్య చేస్తోంది. అన్ని విషయాలు ఉన్నత అధికారికి తెలిసిన గుట్టు చప్పుడుగా నడిపిస్తున్న వ్యవహారం ఒక్కసారిగా వార్త ప్రచురించగా అవక్కైనా అధికారి నాకు అనారోగ్యకారంగా ఆఫీసుకు సరిగా రావట్లేదని సమాధానం ఇవ్వడం వెనక ఉన్న అంతర్యం ఏంటని ప్రశ్నలకు తాగునీస్తోంది.

రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం

.... రాత్రికి రాత్రే ఆర్డర్లు మార్పు ...?

రహదారులు, భవనాల శాఖలో గుట్టుగా జరుగుతున్న అక్రమ విధుల నిర్వహణపై వార్త ప్రచురించిన మరుసటిరోజే హుటాహుటిగా హైదరాబాదులో రియల్ ఎస్టేట్ పనుల్లో బిజీగా ఉన్నా ఉద్యోగిని అధికారులు రప్పించి రాత్రికి రాత్రే డిప్యూటీ ఇంజనీరింగ్ కార్యాలయానికి మార్చడానికి ఆర్డర్ తయారు చేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతోనే ఈతతంగం నడుస్తుందని జిల్లా కేంద్రంలో చర్చ మొదలైంది. కొన్ని ఏళ్ల కాలంగా నడుస్తున్న అక్రమ విధుల వ్యవహారాలను గుట్టుగా ఉన్నదని వెలికి తీయడంతో అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. గుట్టుగా ఉన్న విధి నిర్వాహన బయటికి రాకుంటే ఇంకా కొనసాగించే వారేమో అని విమర్శలు తలెత్తుతున్నాయి. కలెక్టర్ వద్దకు చేరిన పంచాయితీ అక్రమ విధి నిర్వహణలో పనిచేస్తున్న భర్తకు బదులు భార్య పని చేస్తున్న విషయాన్ని వార్త పేపర్ కథనం ప్రచురించగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్పందించారు. జరిగిన అక్రమ నిర్వహణకు సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశించినట్లు సమాచారం. అధికారులు జరిగిన తప్పిదలను ఎలా దిద్దుబాటు చర్యలు చేయాలని తహరాస పడుతున్నారు. వార్త వచ్చిన తర్వాత అధికారులకు కళ్లు తెరిచాయ అంటూ నేటిజెన్లు అనుకోవడం కోసమెరుపు. ఒకవేళ వార్త రాకపోయి ఉంటే ఇలాగే అక్రమ విధి నిర్వహణ కొనసాగుతూ ఉండేదని, తెలిసిన వెంటనే ఉద్యోగిని రప్పించి ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో పనిచేసేందుకు కసరత్తు చేసినట్లు సమాచారం. అయితే కలెక్టర్ సమీకృత భవనంలో పనిచేసే చిరు ఉద్యోగి నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగి వరకు మాన్యువల్ గా కాకుండా, ఫేస్ స్కానింగ్ తోనే హజరు కావలసి ఉంటుంది. కానీ ఎన్నికల కోడ్ ఉండడం వల్ల రాత్రికి రాత్రికి ఆర్డర్ కాపీ మార్చి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో పనిచేసేందుకు ఉద్యోగి ఎలా హజరవుతారన్న దానిపై సందిగ్ధం మాన్యువల్‌గా కొనసాగుతారా... లేక ఫేస్ స్కానింగ్ లో హజరవుతారన్న దానిపై వేచి చూడాలి. మరిన్ని కథనాలతో మీ ముందుకు వార్త ఫోకస్ న్యూస్.

సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

కొత్తకోట మే 2 ప్రభాతవార్త : సీఎం పర్యట న సందర్భంగా సభాస్థలి హెలిపాడ్ ప్రదేశా లను గురువారం జిల్లా ఎస్పీ రక్షిత కె. మూ ర్తి పరిశీలించారు.శనివారం సాయంత్రం 7 గంటలకు కొత్తకోటలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కార్నర్ మీటింగ్ చౌర స్తాను, హెలిప్యాడ్, వివిపి పార్కింగ్, ట్రాఫి క్ రూట్లు సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం బందోబస్తు పరంగా చేయవలసి న ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ వీరా రెడ్డి, డిఎస్పి వెంకటేశ్వరరావు కొత్తకోట సి.ఐ రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఎస్.ఐ మంజునాథ్ రెడ్డి ఉన్నారు.

అభ్యర్థుల ప్రచార జోరు..!!

- మండుటెండల్ని సైతం లెక్కచేయని నాయకులు..

- వారం రోజులకు ముగియనున్న పార్టీల ప్రచారం..

- మరో పది రోజులకు ఎన్నికలు..

భూత్పూర్,మే 2,ప్రభాతవార్త : రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు మరో పదిరోజులలో జరుగనున్న నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచార జోరును పెంచారు.ప్రచారానికి మరో వారం రోజులే గడువుండడంతో మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా అభ్యర్థులు పోటీపడుతూ ప్రచారాలు సాగిస్తూ ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునే యత్నాలు చేస్తున్నారు.మైకుల హోరు, ప్రసంగాల తీరుతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారనే చెప్పాలి.మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి దేవరకద్ర నియోజక వర్గంలో భూత్పూర్ మండలం కీలకమని చెబుతారు.నియోజక వర్గంలో భూత్పూర్ ఓటర్ల తీర్పే అభ్యర్థి గెలుపును నిర్ధారిస్తుందని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన జీఎంఆర్ కొద్ది మెజార్టీతో గెలిచి గట్టెక్కారు.రెండుసార్లు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జీఎంఆర్ చేతిలో పరాజయం పాలయ్యారు.ఇక పార్లమెంట్ విషయానికొస్తే ఎంపి స్థానానికి ప్రముఖంగా త్రిముఖ పోటీ ఉంది.కాంగ్రెస్ నుంచి సీడబ్లుసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, బీజేపీ నుంచి మాజీ మంత్రి,పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ,బీఆర్ఎస్ పార్టీ నుంచి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారంలో ఒకరిని మించి మరోకరు దూసుకుపోతున్నారు.రాముడి పేరుతో బీజేపీ,గ్యారంటీల పేరుతో కాంగ్రెస్,సంక్షేమ పథకాల పేరిట బీఆర్ఎస్ ప్రధానంగా ప్రచారాస్త్రాలుగా వినియోగిస్తూ ముందుకు సాగు తున్నారు.ఎన్నికల వేళ ఆత్మీయ సమ్మేళనాల పేరిట జనాన్ని కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.పార్టీ కోసం ఆహర్నిశలు శ్రమించే నాయకులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పి నాయకులు,కార్యకర్తల్ని ప్రేరేపిస్తూ ఆయా పార్టీల నాయకులు,అభ్యర్థులు తమ గెలుపుకోసం వారిని తమ వైపు తిప్పుకుంటు న్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.ఇక ప్రచారాల విషయానికొస్తే రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీ చంద్‌రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు జీఎంఆర్‌తో కలిసి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఇక బీజేపీ అభ్యర్థి,మాజీ మంత్రి డీకే అరుణ స్థానిక నేతలతో కలిసి ప్రచారాన్ని సాగిస్తున్నారు.బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్న సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాత్రం మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,స్థానిక నేతలతో కలిసి సభలు,సమావేశాలేర్పాటు చేసి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.ఏదేమైనా పాలమూరు పార్లమెంట్ ఎంపి బరిలో ముగ్గురిలో గెలుపెవరన్నది చెప్పడం అసాధ్యమనే చెప్పాలి.ఎవరు గెలిచినా స్వల్పపాటి మెజార్టీతోనే గెలుస్తారని పలువురు రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ఎఫ్.ఎల్.సి నిర్వహణ..

-ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 02 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వణకు అదనంగా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిష న్ల (ఈవీఎంల) ఫస్ట్ లెవల్ చెకింగ్ కొనసాగు తున్న ప్రక్రియను తనిఖీ చేసిన సాధారణ పరిశీ లకులు రుచేస్ జైవన్ని, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం జిల్లాలో పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ప్రక్రియను ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌లు కలిసి పరిశీలించారు. ఈవీఎం, వీవీ ప్యాట్ బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును ఈసీఐఎల్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 19 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నందున పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు, 2 బ్యాలెట్ యూనిట్ల అవసరం ఉన్నం దున అదనపు ఈవీఎంలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు అదనంగా బ్యాలెట్ యూనిట్స్ 1300లు వచ్చాయని, వాటికి మొదటి లెవల్ చెకింగ్ చేయడం జరుగుతుందని, రెండు, మూడు రోజుల్లో ఈవీఎంల తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ఎల్‌సీ ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు ను ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ నిబంధనలు తూచతప్పకుండా పాటించాలని,ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు,, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి

పోలింగ్ సమయం పొడగింపు..

గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్..

గద్వాల ప్రతినిధి మే 2 ప్రభాతవార్త : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సమయాన్ని పొడగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.యం సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా పౌరులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పోలింగ్ సమయాన్ని ఇంతకు క్రితము ఉదయం 7 నుండి 5 గంటల వరకు ఉంటే,ప్రస్తుతం దీనిని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పొడగించి పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ కల్పించిన ఇట్టి అవకాశాన్ని పౌరులందరూ సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే..

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 02 ప్రభాతవార్త: భవిష్యత్తు అంతా ఇక కాంగ్రెస్ పార్టీదే అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ మండలం తెలుగుగూడెం గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశంలో మొత్తం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదల పక్షాన నిలబడి పని చేస్తుందని, అందుకే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజాసేవలో నిమగ్నమయ్యారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ అనేది ఇక భ్రమే అని, బిజెపి మునిగే పడవ లాంటిదని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మల్లు నర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తెలుగుగూడెం ఆంజనేయులు,ఉపసర్పంచ్ ఆంజనేయులు, కుమ్మరి రాములు ఉన్నారు.

పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

మోడీతోనే దేశం అన్ని రంగాల్లో

అభివృద్ధి చెందుతుంది...

-కేంద్ర సమాచార సహాయ శాఖ మంత్రి మురుగన్

వంగూరు, మే 02 ప్రభాతవార్త:భారత ప్రధాని నరేంద్రమోడీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కేంద్ర సమాచార సహాయ శాఖ మంత్రి మురుగన్ అన్నారు. గురువారం వంగూరు గేటు వద్ద వైవి ఫంక్షన్‌హాల్‌లో మండల బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సమాచార సహాయ శాఖ మంత్రి మురుగన్,ఎంపీ రాములు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేంద్రమంత్రి

మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న ఆయా పార్టీల నాయకులు

-మిగతా3లో..

హీట్ స్ట్రోక్ కోసం పోలింగ్ స్టేషన్‌లో చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి...

వనపర్తి ప్రతినిధి మే 1 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తుగా ఏర్పాట్ల కోసం ఎన్నికల సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేశారు.అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ఇతర సంబంధిత వస్తువులతో పాటు అన్ని పీఎస్ (పోలింగ్ స్టేషన్‌లు) తప్పని సరిగా మెడికల్ కిట్‌లు / హీట్ స్ట్రోక్ కోసం మందులు (ఓఆర్ ఎస్ ప్యాకెట్‌లతో సహా) ఉన్న ప్రథమ చికిత్స కిట్‌లను సర ఫరాచేయాలి.ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తగిన సంఖ్యలో,స్థానా ల్లో ఒక ప్రామాణిక కిట్‌ను రూపొందించి,సిద్ధం చేయాలని డీఎంహెచ్ఓ జయచంద్రమోహన్ పేర్కొన్నారు.

మెడికల్ కిట్.. తగినంత సంఖ్యలో మెడికల్ కిట్‌లు / ప్రథ మ చికిత్స వస్తు సామగ్రిని కలిగి ఉండేలా చూసుకోవాలి ఓ టర్లు,పోలింగ్ సిబ్బంది,అత్యవసర పయోగం కోసం ప్రతి పో లింగ్ స్టేషన్ స్థానంలో గ్రామస్థాయి ఆరోగ్య కార్యకర్త (ఆశా లేదా ఎదైనా ఇతర పారామెడికల్ వర్కర్)తో పాటు పట్టకార్లు / అంటుకునే టేప్ / రబ్బరు తొడుగులు పునరుజ్జీవన పరిక రాలు/మాస్క్‌లు,శానిటైజర్లు మొదలైనవి అందుబాటులో ఉం చాలి.దీనికి సంబంధించి,డీఎంహెచ్ఓ జిల్లా ఎన్నికల అధికా రి (డీఈఓ)తో సంప్రదించి,మందుల యొక్క ప్రామాణిక జా బితా ,వినయోగదారు సూచనలను సిద్ధం చేయాలి.వేసవి లో,ప్రతి పోలింగ్ పార్టీకి వారి స్వంత ఉపయోగం కోసం ఏదైనా ఓటరు కోసం ఓరల్ రీహాడ్రేషన్ సాల్ట్‌లు (ఓఆర్ఎస్) సరఫరా చేయబడతాయి.వడ దెబ్బ,హీట్ స్ట్రోక్ విషయంలో చేయవలసినవి ,చేయకూడనివి పై హ్యాండ్-బిల్ తయారు చేసి,పోలింగ్ పక్షానికి సరఫరా చేయవచ్చు.నిర్జలీకరణం నుం డి తమను తాము రక్షించుకోవడానికి తడి తువ్వాళ్లను తీసు కువెళ్లమని ఓటర్లకు ఒక విజ్ఞప్తిని జారీ చేయవచ్చు.మహిళా ఓటర్లు తీసుకురాకుండా ఉండమని సలహా ఇవ్వవచ్చు.వేడి వాతావరణంలో పిల్లల వారితో పాటు పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారు,డీఈఓతో సంప్రదించి,అవసరమైన పారామెడి కల్ వ్యక్తుల జాబితాను సిద్ధం చేయాలని డీఎంహెచ్ఓలు ఆదేశించారు.అటువంటి పారామెడికల్ స్టాఫ్ మెంబర్ ప్రతి మొబైల్ పెట్రోల్ యూనిట్,సెక్టార్ ఆఫీసర్‌తో పాటు వారి వాహనాల్లో అవసరమైన మందులతో పాటు వెళ్లాలి.ఇటువం టి మొబైల్ పెట్రోలింగ్ యూనిట్లు ప్రతి గంటకు ఒక సారి ప్రతి పోలింగ్‌స్టేషన్‌కు తాకాలి.ప్రాధాన్యంగా,పోలింగ్ పార్టీకు ఇవ్వబడిన ప్రథమ చికిత్స సౌకర్యాలతో పాటు అటువంటి సహాయం అవసరమైన ఏఓటరుకైనా తక్షణ వైద్య సహాయం అందుబాటులో ఉంటుంది.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక పారామెడికల్ సిబ్బందిని నియమించాలి.ఒకవేళ పోలింగ్ స్టేషన్‌స్థానంలో పోలింగ్ స్టేషన్ సంఖ్య ఎక్కువగా ఉంటే,ఎ క్కువ మంది పారా మెడికల్ సిబ్బందిని ఉంచవచ్చు.ఒక్కో లొకేషన్‌లో ఎన్ని పోలింగ్ స్టేషన్ల వివరాలు అన్ని కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి.

జిల్లా మేజిస్ట్రేట్లు

పారామెడికల్ సిబ్బందికి తగిన శిక్షణ కూడా అందించవచ్చు పోలింగ్ స్టేషన్‌లకు అవసరమైన వా టిని ఎలా చేయాలో తెలియజేసేందుకు వారిని నియమించా రు.వేడి స్ట్రోక్ కేసులు,ఇతర లక్షణాలను నిర్వహించండి. అధి క శరీర ఉష్ణోగ్రత (103డీగ్రీ ఎఫ్ లేదా అంతకంటే ఎక్కువ) 1.వేడి,ఎరువు,పొడి లేదా తడి చర్మం 2.వేగవంతమైన, బల మైన పల్స్ 3.తలనొప్పి 4.మైకము 5.వికారం 6.గందరగో ళం 7.స్పృహ కోల్పోవడం (పాస్ అవుట్) ఒక వ్యక్తి హీట్ స్ట్రోక్‌ను అనుభవిస్తున్నాడని మీరు అనుకుంటే,తక్షణమే వైద్య సహాయం తీసుకొండి.108 లేదా మీ స్థానిక అత్యవసర నం బర్‌కు కాల్ చేయండి.అత్యవసర చికిత్స కోసం వేచి ఉన్న ప్పుడు వేడెక్కిన వ్యక్తిని చల్లబరచడానికి తక్షణ చర్య తీసు కొండి .వ్యక్తిని నీడలో చల్లటి టబ్ లేదా కూల్ షవర్‌లో ఉం చి,అందుబాటులో ఉన్న ఏ సాధనాలతోనైనా చల్లబరచండి, గార్డెన్ గొట్టంతో పిచికారి చేయండి ,చల్లటి నీటితో స్పాంజ్, చల్లటి నీటితో పొగమంచుతో ఫ్యాన్ చేయండి లేదా వ్యక్తిపై మంచు ప్యాక్‌లు లేదా చల్లని,తడి తువ్వాళ్లను ఉంచండి.తల ,మెడ,చంకలు,గజ్జలు

డాక్టర్ జయచంద్ర మోహన్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి.

మెడికల్ కిట్ ..

తగిన సంఖ్యలో మెడికల్ కిట్‌లు/ఫస్ట్-ఎయి డ్ కిట్‌లు ఉండేలా చూసుకోవాలి ఏజెంట్/కత్తెర/దుప్పటి/పట్ట కార్లు/ అంటుకునే టేప్/రబ్బరు తొడుగులు పునర్జీవన పరికా రాలు/మాస్‌కలు,శానిటైజర్లు మొదలైన వాటితో పాటు గ్రామ స్థాయి ఆరోగ్య కార్యకర్త ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లు, పో లింగ్ సిబ్బంది అత్యవసర ఉపయోగం కోసం అందుబాటు లో ఉంచాలి.దీనికి సంబంధించి,డీఈఓ,,జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్‌తో సంప్రదించి,మందుల యొక్క ప్రామాణిక జాబి తా,వినయోగదారు సూచనలను సిద్ధం చేయాలి.నీల్జలికరణం తమను తాము రక్షించుకోవడానికి తి తువ్వాళ్లను తీసుకోని వెళ్లాని ఓటర్లకు విజ్ఞప్తి ని జారీ చేయవచ్చు.వేడి వాతావరణ పరిస్థితులలో తమతో పాటు పిల్లలను పోలింగ్ స్టేషన్‌లకు తీసుకురావద్దని మహిళా ఓటర్లకు సూచించవచ్చు. డీఈఓ ప్రధాన జిల్లా వైద్య అధికారుల కార్యాలయాల నుండి పారా మెడికల్ సిబ్బంది సేవలను అభ్యర్థించాలి.అటువంటి పారా మెడికల్ స్టాఫ్ సభ్యుడు ప్రతి మొబైల్ పెట్రోల్ యూని ట్,సెక్టార్ ఆఫీసర్‌తో పాటు వారి వాహనాల్లో అవసరమైన మందులతో పాటుగా ఉంటారు. మీ ప్రథమ చికిత్స వస్తు సామాగ్రిలో మీకు అవసరమైన కొన్ని పరికరాలు:1.పట్టీలు (అన్ని పరిమాణాలు) 2.స్టెరైల్ గాజుగడ్డ పట్టీలు. 3. కాటన్ బాల్స్,కాటన్ టిప్డ్ స్వాబ్స్ 4.తక్షణ చల్లని ప్యాక్‌లు 5.థ ర్మామీటర్ 6.పునర్వినియోగపరచలేని రబ్బరు పాలు లేదా సింథటిక్ చేతి తొడుగులు హీట్ వేవ్ : నేషనల్ డిజాస్టర్ మే నేజ్‌మెంట్ అథారిటీ ద్వారా చేయవలసినవి,చేయకూడనివి. హీట్ వేవ్ పిరిస్థితులు శారీరక బత్తిడికి కారణమవుతాయి, ఇ ది మరణానికి కూడా దారితీయవచ్చు.హీట్ వేవ్ సమయం లో ప్రభావాన్ని తగ్గించడానికి,హీట్ స్ట్రోక్ కారణంగా తీవ్రమై న అనారోగ్యం లేదా మరణాన్ని నివారించడానికి,మీరు ఈ క్రింది చర్యలు తీసుకోవచ్చు.ముఖ్యంగా మధ్యాహ్నం 12.00 నుండి 3.00 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం మానుకోండి.తగినంత నీరు త్రాగండి,వీలైనంత తరుచుగా, దాహం లేకపోయినా తేలికైనా,లేత రంగు,బదులుగా ,పోరస్ కాటన్ దుస్తులను ధరించండి.రక్షణ కళ్లజోడు ఉపయోగించం డి,ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు /టోపి,బూట్లు లేదా చప్పల్స్ బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శ్ర మతో కూడిన కార్యకలాపాలను నివారించండి.మధ్యాహ్నం 12నుంచి 3గంటల మధ్య బయట పనిచేయడం మానుకోం డి.ప్రయాణిస్తున్నప్పుడు మీతో పాటు నీటిని తీసుకెళ్లండి.శరీ రాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్,టీ,కాఫీ,కార్బొనేటెడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండండి.అధిక ప్రోటీన్ కలిగిన ఆ హారాన్ని మానుకోండి,పాత ఆహారాన్ని తినవద్దు.మీరు బయ ట పని చేస్తుంటే ,టోపి లేదా గొడుగు ఉపయోగించండి మీ తల ,మెడ,ముఖం,అవయవాలపై తడి గుడ్డను ఉపయోగిం చండి.పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను లేదా పెంపుడు జంతువులను ఉంచవద్దు మీకు మూర్ఛ అనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.ఓఆర్ఎస్,లస్సీ,తోరణి (బియ్యం నీరు),నిమ్మ,నీరు,మజ్జిగ మొదలైన ఇంట్లో తయా రుచేసిన పానీయాలు వాడండి ఇవి శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి.జంతువులను నీడలో ఉంచండి,వాటిని త్రాగడానికి పుష్కలంగా నీరు ఇవ్వండి మీ ఇంటిని చల్లగా ఉంచండి,వాటిని త్రాగడానికి పుష్కలంగా నీరు ఇవ్వండి మీ ఇంటిని చల్లగా ఉంచండి,కర్టెన్లు,షటర్లు లేదా సన్‌షేడ్‌లను ఉపయోగించండి రాత్రి కిటికిలను తెరవండి.ఫ్యాన్లు,తడి దుస్తులను వాడండి,తరచుగా చల్లటి నీటితో స్నానం చేయండి.

వడ దెబ్బ వల్ల ప్రభావితమైన వ్యక్తికి చికిత్స చేయడానికి చిట్కాలు

వ్యక్తిని చల్లని ప్రదేశంలో,నీడ కింద పడుకోబెట్టండి.తడి గుడ్డతో ఆమెను/అతన్ని తుడవండి/వాష్ చేయండి.శరీరం తరమగా తలపై సాధారణ ఉష్ణోగ్రత నీటిని పోయాలి.తీసుకురావడం ప్రధాన విషయం శరీర ఉష్ణోగ్రత డౌన్.వ్యక్తికి ఓఆర్ఎస్ త్రాగడానికి లేదా నిమ్మ సర్బత్/తోరణి లేదా శరీరాన్ని రీహైడ్రేట్ చేయడానికి ఉపయోగపడే ఏదైనా ఇవ్వండి.వ్యక్తిని వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లండి.హీట్ స్ట్రోక్‌లు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్నందున

ఉప్పరపల్లి వరి కొనుగోలు కేంద్రం సందర్శన

ఉప్పునుంతల, మే 02 ప్రభాతవార్త: వరి కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి వారు మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. వారం రోజులు గడుస్తున్నా నేటికి వరిధాన్యం కేంద్రానికి రాకపోవడం పట్ల గురువారం డిఆర్‌డిఓ అడిషనల్ పిడి లక్ష్మినారాయణ సందర్శించారు. వరిధాన్యం పూర్తి దశకు వస్తున్న కేంద్రానికి రాకపోవడానికి గల కారణాలను ఐకెపి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ఏర్పాటు చేసే వరకు రైతులు ఇతర మిల్లులకు వరిధాన్యం విక్రయించుకున్నట్లు అడిషనల్ పిడి లక్ష్మినారాయణకు ఐకెపి ఎపిఎం సైదులు వివరించారు. వరిధాన్యం కొనుగోలు చేస్తున్నామని హంగామా ఆర్భాటంతో ప్రారంభించినప్పటికీ ఐకెపి వారు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రానికి వరిధాన్యం రాకపోవడం వారిపట్ల నమ్మకం లేకపోవడమా? కేంద్రాలపై రాజకీయ ప్రభావం పడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఉప్పరిపల్లి కొనుగోలు కేంద్రంపై రాజకీయ ప్రభావం పడినట్లు తెలుస్తుంది. ఏదేమైనప్పటికి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విజయవంతమైన ఆరోగ్య శిబిరం

బిజినేవల్లి, మే 02 ప్రభాతవార్త: లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగనూరు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వైద్యారోగ్య శిబిరం విజయవంతమైంది. లట్టుపల్లి ఆయుష్ వైద్యాధికారి డా. మేఘనారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో వేసవి తాపాన్ని తట్టుకొనేందుకు ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. తాగునీరు పెద్దలు కనీసం 15 నుంచి 17 గ్లాసులు తాగాలని చిన్నారులు తొమ్మిది ఉంచి 11 గ్లాసుల త్రాగునీరు ప్రతిరోజు తీసుకోవాలన్నారు. నిత్యం పనులకు వెళ్లే కూలీ లు మధ్యాహ్నం 11.30 గం.లలోపు పనులు ముగించుకుని ఇంటికి చేరుకోవాలని సూచించారు. శిబిరంలో 56 మంది రోగులను పరీక్షించగా అందులో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను, చర్మవ్యాధి గ్రస్తులను, అలర్జీ రోగులను పరీక్షించి, చికిత్స చేసి మందులు అందించారు. శిబిరంలో ప్రతి ఒక్కరికి సాధారణ బిపి, షుగర్ రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మాసిస్టు దివ్య ఆరోగ్య కార్యకర్త టి. యాదగిరి, ఆశా కార్యకర్తలు బాలమణి, అనిత, నాగమ్మ, గ్రామస్తులు, రోగులు పాల్గొన్నారు.

నాగర్ దొడ్డి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి

మల్దకల్ మే 2 ప్రభాతవార్త : నాగర్‌దొడ్డి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఈసిసిఈ లో భాగంగా స్కూల్ డే/అన్యువల్ డే కు హాజరు కావడం జరిగింది. చిన్నారులతో ముచ్చటించారు అంగన్వాడీలో టివి ద్వారా ప్లిలలకు ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాల వీడియోలను చిన్నారులతో కలిసి వీక్షించారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ డ్రెస్ కోడ్ లో చాలా అందంగా, ఆనందంగా ఉన్నారని సంతోషం వ్యక్తికరించారు తల్లిదండ్రులను టీచర్ వనజాక్షి నీ అభినందించారు.ప్రీ స్కూల్ మూల్యంకన పత్రాలను పిల్లలకు అందించారు.ఇట్టి సందర్శనలో ఐడిఎస్ సిడిపిఓ కమలదేవి,డిసిపిఓ నరసింహ, సూపర్వైజర్ నాగరాణి అంగన్వాడి టీచర్ వనజాక్షి,చిన్నారుల తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

ఓటు ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుంది...

-మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

కల్వకుర్తి, మే 02 ప్రభాతవార్త:ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి ఓటర్ల అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని, ప్రజాస్వామ్యం ఓటరను కాపాడుతుందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కున వినియోగించుకోవాలని, ఓటు భారత పౌరుని స్వతంత్ర్య హక్కు అని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నూతన ఓటు కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయడానికి సీఈఓ తెలంగాణ.ఎన్‌ఐసి.ఇన్‌లో ఫాం 6 ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇట్టి స్వతంత్ర హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా తమ తమ సంఘ సమావేశాల్లో తెలియపర్చాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, కాలనీ వాసులు, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

10లో కేజీబీవీ విద్యార్థినికి జిల్లా 2వ ర్యాంక్...

ప్రశంస పత్రం అందజేసి అభినందించిన జిల్లా కలెక్టర్

కల్వకుర్తి, మే 02 ప్రభాతవార్త:చారకొండ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని పగిళ్ల వరలక్ష్మి ఇంగ్లీష్ మీడియంలో 9.7 జి.పి.ఎ మార్కులతో జిల్లా 2వ ర్యాంక్ సాధించింది. జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా బుధవారం విద్యార్థినితో పాటు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలు ప్రశంస పత్రం అందుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థిని వరలక్ష్మిని శాలువాలతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ సౌకర్యాలను వినియోగించుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజుల, బోధన సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కండువా కప్పుకున్న భూత్పూర్ ఎంపిపి ..!!

-దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్,ఏఐసీసీ కార్యదర్శి సంపత్,ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిల సమక్షంలో.. కాంగ్రెస్‌లో చేరిన ఎంపిపి పలువురు సర్పంచులు..

భూత్పూర్,మే 2,ప్రభాతవార్త : గత కొంత కాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపిపి) కదిరే శేఖర్‌రెడ్డి గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్),ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ సంపత్‌కుమార్,ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.గురువారం భూత్పూర్ పట్టణంలోని కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కాంగ్రెస్ ముఖ్యనాయకుల ఎన్నికల ప్రచార ప్రత్యేక సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి పలువురు సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ సంపత్‌కుమార్,ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.కాంగ్రెస్‌లో చేరిన భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,కరివెన మాజీ సర్పంచి జహంగీర్‌బీ,బాలేమియా,మద్దిగట్ల సర్పంచి ప్రియాంకరెడ్డి, ఓంకార్‌రెడ్డి,డిప్యూటీ సర్పంచి పిట్టల శేఖర్,సింగిల్ విండో డైరెక్టర్ రాంరెడ్డి,కరివెన ఎంపిటీసీ నిర్మలామాధవరెడ్డి,కొత్తమొల్గర,భూత్పూర్ గ్రామల నుంచి బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్యనాయకులతో పాటు వందలాది మంది ఎంపిపితో పాటు కాంగ్రెస్‌లో చేరారు.వీరికి దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్,ఏఐసిసి కార్యదర్శి సంపత్,ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిలు కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్,ఏఐసిసి కార్యదర్శి సంపత్‌లు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు ఆకర్శితులై పలువురు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపిలు,ఎమ్మెల్సీలు, ఎంపిపిలు, సర్పంచులు,ముఖ్యనాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని,రాష్ట్ర అభివృద్ధి కోసం అందరితో కలిసికట్టుగా పనిచేస్తూ రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు నాయకులు గోవర్ధన్ గౌడ్,బోరింగ్ నర్సింములు,లిక్కి విజయ్‌గౌడ్, జైదు శ్రీనివాసులు,మంగలి వెంకట్‌నారాయణ,సంజీవరెడ్డి, తమన్న గౌడ్,అన్వర్‌పాష,బజార్ పరుశురాం,భీమస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎంఆర్,ఏఐసీసీ కార్యదర్శి సంపత్,మన్నె జీవన్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరుతున్న మద్దిగట్ల సర్పంచి ప్రియాంకరెడ్డి దంపతులు

చెరువు కట్టను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు మే 2 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణ సమీపంలో ఉన్నటువంటి పరమేశ్వర స్వామి చెరువు కట్టను ప్రస్తుత ఎన్నికలు పూర్తయిన వెంటనే అభివృద్ధి పరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మక్తల్‌శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం రోజు ఆత్మకూరు మండలంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్టపై వెళుతూ కొంతసేపు అక్కడే ఆగి చెరువు కట్టను శాసనసభ్యులు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఏమి వివరాలు వెల్లడించలేక పోతున్నామని ఎన్నికలు పూర్తయిన వెంటనే ఆత్మకూరు మీదుగా కొత్తకోట ఆత్మకూరు మీదుగా మహబూబ్‌నగర్ పరమేశ్వర స్వామి చెరువు కట్టను 100 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం పూర్తి చేసి ఆత్మకూర్ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు రహతుల్లా తులసిరాజు యాదవ్, నల్లగొండ శ్రీనివాసులు, రఫీక్ , వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ పరమేశ్వర్ చెరువు కట్టను పరిశీలిస్తున్న మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే

ఆత్మకూరు మే 2 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామ సమీపంలో గల దర్గా వద్ద గ్రామస్తులు నిర్మించినటువంటి నూతన వాటర్ ట్యాంక్‌ను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గురువారం రోజు ప్రారంభించారు. ఆత్మకూర్ పిన్నంచర్ల గ్రామ సరిహద్దులో వెలసినటువంటి దర్గా వద్ద ఎందచర్ల గ్రామానికి చెందిన కుమ్మరి శంకర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేదల దాహార్తిని తీర్చేందుకు సొంత నిధులతో నిర్మించినటువంటి వాటర్ ట్యాంకును మక్తల్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పాటుగా దర్గాకు వచ్చే భక్తులకు ఎల్లవేళలా మంచినీటి సౌకర్యం కల్పించిన కుమ్మరి శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. కుమ్మరి శంకర్ దాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కేషన్, నాగరాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, గంగాధర్ గౌడ్, తులసిరాజు యాదవ్, రహమతుల్లా , వెంకటేశ్, నల్లగొండ శ్రీనివాసులు తదితరులతో పాటు గా పలువురు నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

అయిజ పెదవాగు బ్రిడ్జి నిర్మాణం
పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలి

లేదంటే పోరాటానికి సిద్ధమని అఖిలపక్ష కమిటీ డిమాండ్

అయిజ మే 2 ప్రభాతవార్త : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉన్న సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో పెదవాగు పై బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ గురువారం అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘం నాయకులు, దళిత సంఘాల, కుల సంఘాలు, రైతు సంఘాలు ఏకతాటి పై వచ్చి ఐజ పెదవాగు పై బ్రిడ్జి నిర్మించకపోతే తీవ్ర పోరాటానికి సిద్ధమని ప్రకటించారు. గతంలో ఐజలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో అందరం కలిసికట్టుగా అనేక విజయాలు సాధించాలని ఇప్పుడు కూడా బ్రిడ్జి నిర్మించే పోరాటంలో పనిచేయుటకు సిద్ధమని తీర్మానించారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఒకే మాట ఒకే బాటగా ఈ సమస్య పై ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. ప్రజాప్రతినిధులు ఎవరైన ఐజ ప్రజల బాధలు దృష్టిలో ఉంచుకోని పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. తాత్కాలిక పరిష్కారం చూప కుండా, బ్రిడ్జి పూర్తి నిర్మాణం బీటీ రోడ్డుతో సహవేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని పత్రులు అధికారులకు సూచించారు. అన్ని పార్టీల నాయకులు దయచేసి బేషాజాలు వదిలి ప్రజల కోసము, బ్రిడ్జి సమస్య పరిష్కారం కోరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని అచలపక్ష కమిటీ సమావేశంలో కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమస్య పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆమరణ నిరాహార దీక్షకు చేయాడానికి కూడా వెనుకాడమని ఈ సందర్భంగా వక్తలు తీర్మానించారు. మొదటి దశలో సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి వచ్చే సోమవారం రోజు కలెక్టర్ కమిటీ వినతి పత్రం ఇవ్వాలని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నెల 20వ తేది వరకు ప్రభుత్వ మునకు సమయం ఇచ్చి ఆ తర్వత ఉద్యమ కార్యచరణ ప్రకిటిస్తామని అచలపక్ష కమిటీ సభ్యులు తెలియజేశారు. కనుక ఐజ మండల ప్రజల బ్రిడ్జి ప్రారంభం అయ్యే వరకు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఆశ్చర్యానికి గురి చేసిన ఘటన
తొడ భాగంలోకి దూసుకుపోయిన చెట్టుకొమ్మ

అలంపూర్ మే 2 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం మద్దూరు గ్రామానికి చెందిన మాలిక్ (28) రోజు మాదిరిగానే ట్రాక్టర్లో ఇసుక లోడుతో మానపాడు వైపు వెల్తుండగా అమరవాయి గ్రామశివారులో బోల్తా పడింది.ఈ సంఘటనలో మాలిక్ (28) తొడ భాగంలో చెట్టు కొమ్మ ఇరుక్కుంది.తీవ్రంగా గాయపడి 15 నిమిషాల పాటు నొప్పిని భరిస్తూ కేకలు వేశాడు సంఘటన స్థలానికి ఎస్ఐ చంద్రకాంత్,మానవపాడు గ్రామస్తులు చేరుకుని కట్టెలు కోసే రంపంతో తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మను అలాగే ఉంచి అటు ఇటు కోశారు. తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మ బయటకు రాకపోవడంతో హుటాహుటిన మానోపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బలమైన గాయం కారణంగా నొప్పితో బాధపడుతున్న మాలిక్ ను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన నేనావత్ వీరేందర్

బాలానగర్, మే 02 ప్రభాతవార్త: బాలానగర్ మండలం పెద్దబాయితండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం గోరిగడ్డ తండావాసి పాత్లవత్ లచ్చు అనారోగ్య కారణాల వల్ల చనిపోయారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకుడు నేనావత్ వీరేందర్ తనవంతుగా అంత్యక్రియలకు రూ. 10 వేలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో పాత్లావత్ తండా వాసులు శంకర్‌నాయక్, మోతిలాల్ నాయక్, లోక్యనాయక్, సక్రునాయక్, లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 02 ప్రభాతవార్త:తాడూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యార రమేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లురవిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యార రమేష్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని, యావత్ దేశం బాగుపడాలన్న, పేద బడుగు, బలహీన వర్గాలకు సముచిత స్థానం ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మూఢత్వం... మూర్ఖత్వం..!

ప్రజల్లో పెరుగుతున్న మూఢనమ్మకాలు

అంధ విశ్వాసాలతో అకృత్యాలు

ప్రధాన కూడళ్లే లక్ష్యంగా వింత పోకడ

విద్యావంతుల్లోనూ విపరీత ధోరణులు

భయపడుతున్న పాదచారులు, ప్రజలు

వనపర్తి ప్రతినిధి మే 2 ప్రభాతవార్త: శాస్త్ర సాంకేతిక రంగాలు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న తరుణంలో మానవుడు రోదసీలోకి సునాయాసంగా వెళ్లి వస్తూ నూతన ఆవిష్కరణలు చేస్తుంటే రాను రాను ప్రజల్లో మూఢత్వం అదే స్థాయిలో తారా స్థాయికి చేరుతుంది. దీంతో గ్రామాల్లో నలుమూలలా మూడు, నాలుగు దారులు కలిసేచోట మంత్రించిన నిమ్మకాయలు, రక్తపు రంగులో అన్నపుముద్దలు దర్శనమిస్తున్నాయి. విజ్ఞానం తక్కువగా ఉండి నాగరికత అభివృద్ధి చెందని సమాజంలో మూఢనమ్మకాలు క్రమేపి తగ్గుతూ వస్తుంటే పాలకులు అవలంభిస్తున్న కొన్ని చర్యలతో ఇటీవల మూఢనమ్మకాల జాఢ్యం మరింతగా పెరుగుతుంది. వీటిని రూపుమాపేందుకు కొన్ని సామాజిక సంస్థలు, పోలీసులు తమ కళాజాతాల ద్వారా ప్రజల్లో కొంత చైతన్యం కలిగిస్తున్నారు. అయినా ప్రజలు మూర్ఖత్వంతోటి బతుకుతూ వింత పోకడలు పోతున్నారు.

గిరిగీసుకుని... లోబడి....

టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందుతున్నా ప్రజలు మాత్రం తిరోగమనంలోకి వెళ్తుండడం ఆశ్చర్యాన్ని కలిగించే అంశం ఖండాంతరాలు దాటి ప్రపంచంలోని అన్ని దేశాలు చుట్టివస్తున్నా మనిషి మాత్రం తాను గిరిగీసుకున్న చట్రంలో కొన్నింటికే లోబడి బతుకుతున్నాడు. ఎంత చదువు చదివినా ఇలాంటి మూఢనమ్మకాలను బాగా నమ్ముతుండడం గమనార్హం. మారుతున్న సమాజాన్ని చూసైనా వీరిలో మార్పురావాలని పలువురు కోరుతున్నారు.

ప్రధాన కూడళ్లే లక్ష్యంగా... గ్రామ శివారులోని పలు కాలనీలు విలీన గ్రామాల నుంచి వచ్చే రోడ్ల కూడళ్లలో మంత్రించిన నిమ్మకాయలు, రక్తపు రంగులో అన్నపు ముద్దలు కలిపి ఇస్తారాకుల్లో పెడుతున్నారు. తెల్లవారే సరికి ఆ ఇస్తారాకులు దర్శనమిస్తుండడంతో అటువైపు వెళ్లాలంటేనే ప్రజలు ఒక్కసారి ఏదో భావనకు లోనవుతూ భయపడిపోతున్నారు.

ఇలా చేయడం వలన తమకు వచ్చిన జబ్బులు, అవహించినవి ఏవో పోయి తమకు మంచి జరుగుతుందన్న మూఢనమ్మకం. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు స్వాములు, పూజలు చేసేవారు మంత్రాలు, తంత్రాల పేరుతో అమాయక ప్రజల నుంచి డబ్బులు గుంజుతున్న సందర్భాలు లేకపోలేదు.

వైదిక యువశక్తి
నిర్మాణ బాలుర వేసవి శిక్షణ శిబిరం

జడ్చర్ల, మే 02 ప్రభాతవార్త: జడ్చర్ల మండల కేంద్రంలోని ఆర్యసమాజ మందిరంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కర్రసాము, యోగ, ధ్యానము, ఆసనాలు, కరెన్సీ హర్యానా వేద విద్వాంసులు ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ఆర్య సమాజం జడ్చర్ల వారి సూచన మేరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన యువశక్తి బాలురకు వివిధ కార్యక్రమాలలో పాల్గొనేలా విద్యార్థులకు క్రియేటివిటీ సృజనాత్మకత, అభివృద్ధి పొందే విధంగా శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నది. కార్యక్రమంలో ప్రధాన్ గుబ్బ నరసింహులు, బక్క రాజేశ్వర్ మంత్రి, ధ్యాసమోని కృష్ణయ్య ఉపమంత్రి, కోశాధికారి విజయకుమార్, రామకృష్ణ, వేద విధ్వాంసులు ప్రభాకర్ గురించి నరసయ్య, ప్రవంతి, వివిధ గ్రామాల సమాజం అధ్యక్షులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఓటర్లకు స్లిప్పుల పంపిణీ

■మండలంలో 41,796 ఓటర్లు ■తహసీల్దార్ నరెందర్

ఇటిక్యాల, మే 02ప్రభాతవార్త: 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇటిక్యాల ఉమ్మడి మండలంలో 41,796 మంది ఓటర్లు ఉన్నా రని ఇందులో మహిళలు 21,106, పురుషులు 20 వేల 689 మంది ట్రాన్స్ జెండర్ ఒకరు చొప్పున మండల ఓటర్లు ఉన్నారని ఎంపి ఎన్నికల నేపథ్యంలో మండ లంలోని బిఎల్ఓల ద్వారా ఇప్పటికే 80 శాతం ఓటర్లు స్లిప్పుల పంపిణీ చేపట్టినట్లు మరో రెండు మూడు రోజుల్లో 100 శాతం మేర ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తవుతున్నట్లు తహసిల్దార్ నరెందర్ తెలిపారు. అదేవిధంగా మండలంలో 49 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు అలాగే మండ లంలో 85 ఏళ్ల పూర్తయిన వారికి ఇంటి దగ్గరే ఓటుహక్కు కల్పించేందుకు మునగాల, ఎర్రవల్లి, కోదండపురం గ్రామాలలో ముగ్గురు ఓటర్లు ఉన్నట్లు మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పవిత్రమైన ఓటరును ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటుహక్కును సద్వినియోగం చేసుకుని పూర్తిస్థాయిలో గ్రామాల్లో ఓటరు తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని తహసిల్దార్ నరెందర్ కోరారు.

టిఆర్ఎస్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

అమరచింత మే2 ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలోని టిఆర్ ఎస్ 9వ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డితో పాటు ప్రకాష్ రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి, బండల బాబు,రవి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి,అయూబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,కేజీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు,లక్ష్మీ కాంత్ రెడ్డి,బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు, విష్ణు,వెంకటేశ్వర్ రెడ్డి,తిరుమలేష్,తౌఫిక్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

కోదండపురంలో పుల్లన్న భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న పోతురాజు సోమన్నాథ్రి

ఇటిక్యాల, మే 02 ప్రభాతవార్త: మండల పరిధి లోని కోదండపురం గ్రామంలో బోయ పుల్లన్న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత కుమార్ సూచన మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నీలి శ్రీనివాసులు, కొండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళ్ ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమన్నాథ్రి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి, నరసింహులు యాదవ్, పుల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు గ్రామానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలి పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ నీలి శ్రీనివా సులు 5 వేలు, పోతురాజు సోమన్నాథ్రి 5 వేలు ఆర్థిక సహాయం ఆ కుటుంబా నికి అందజేశారు. వీరి వెంట హనుమంతు, ఖాజావలి, రమేష్, నరసింహ, బజారి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్,లక్ష్మారెడ్డి లాంటి నాయకులు మీకు దొరకరు : వైస్ ఎంపిపి వెంకటాచారి

బాలానగర్,మే 02 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ నుండి కొందరు నాయకులు కాంగ్రెస్‌లోకి, బిజెపిలోకి పోతు న్నారని, కానీ పార్టీ మారే ముందు ఒకసారి ఆలోచన చేయాల్సిందిగా, కెసిఆర్, లక్ష్మారెడ్డి లాంటి నాయకులు మీకు దొరకరని, అధికారం ముఖ్యం కాదు, పార్టీ ముఖ్యమని వైస్ ఎంపిపి వెంకటాచారి తెలిపారు. మీరు పార్టీ మారుతున్నారంటే పార్టీకి ద్రోహం చేసినట్టే అన్నా రు.ఇన్ని రోజులు పార్టీ మిమ్మల్ని నమ్మి ఎన్నో అవకాశా లు కల్పించిందని సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి, మార్కెట్ డైరెక్టర్, ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సింగిల్ విండో డైరెక్టర్‌గా అవకాశాలు కల్పించిందని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఆ పదవులు ఇచ్చినందుకే మీకు సమాజంలో గౌరవం ఉందని, ఆ పదవులు లేకుంటే మీరు ఎవరో సమాజంలో ఎవరికీ తెలియదని, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు మిమ్మల్ని వాడుకొని వదిలేసే రోజు వస్తుందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని,పార్టీ మారిమీ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని నాయకులకు ఆయన సూచించారు.

రేపు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి రాక

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట మే2 ప్రభాతవార్త: కొతనతకోట పట్టణ కేంద్రానికి ఈ నెల 4వతేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిమపల్లి యాదవ్ ,కొతనతకోట మున్సిపాలిటీ అధ్యక్షులు మేస్త్రి శ్రీను తెలిపారు. గురువారం కొతనతకోట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 4వ తేదీనసాయంత్రం 4 గంటలకు చౌరస్థాలో కార్నర్ మీటింగ్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసుదన్‌రెడ్డి, పాలమూరు పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి కూడా వసుతన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయ కులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,కొతనతకోట ముఖ్య నాయకులు జడ్పిటిసిలురైతు సమితి అధ్య క్షులు, సర్పంచులు,ఎంపిటిసిలు జిల్లా రైతు నాయకులు,కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ చైర్మన్,మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సి పల్ కో ఆప్షన్ సభ్యులు, మండల పట్టణ మహిళా నాయకులు,మాజీ కోఆప్షన్ సబ్యులు మండల ఎస్సి,ఎస్టి మైనారి టి అధ్యక్షులు,మండల టౌన్ యూత్ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ డైరెక్టర్లు,పాక్స్ డైరెక్టర్లు(మాజీ సిడిపి,సింగిల్ విండో,మార్కెట్ చైర్మన్లు,సర్పంచులు,ఎంపిటిసి ఎల్యు,వార్డ్ సభ్యులు, గ్రామపార్టీ అధ్యక్షులు)ఎన్ఎస్యుఐ,సేవదళ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు వ్యాపారస్తులు,రైతులు, మహిళలు,యువకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు,అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

కల్వకుర్తి, మే02 ప్రభాతవార్త: చారకొండ మండలం శిర్సనగండ్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన హుండిని ఎండో మెంట్ ఇన్‌స్పెక్టర్ వీణధరి, ఆలయ ఈఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో లెక్కించారు. దాదాపు 10 రోజులపాటు కొనసాగిన బ్రహ్మోత్సవాలకు హాజరైన భక్తులు వేసిన కానుకలను దేవాదాయశాఖఆధ్వర్యంలో హుండీని లెక్కించగా రూ.8,26,978ల ఆదాయం, 300 గ్రాముల వెండి వచ్చినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఈఓ మల్లెల రఘు, ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, పూజారులు లక్ష్మణశర్మ, గోపి శర్మ, ప్రవీణ్‌శర్మ, వేణుశర్మ ఉన్నారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్, జడ్పి చైర్మన్ సరిత, ఎంపీ అభ్యర్థి మల్లు రవి

ఇటిక్యాల మే2 ప్రభాతవార్త: ఈ నెల 5న ఆదివారం ఇటిక్యాల మండలం ఎర్రవల్లి చైరస్తాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార జన జాతర బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిధిగా హాజరుకానున్నట్లు పెద్ద ఎత్తున అలంపూర్ గద్వాల వనపర్తి నియోజక వర్గాల నుండి పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్యపిలుపునిచ్చారు.గురువారం సాయంత్రం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో 5వ తేదీ ఆదివారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార బహిరంగ సభ స్థలాన్ని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు మాట్లాడుతూ ఎర్రవల్లి చౌరస్తాలో జరిగే ఎన్నికల ప్రచార బహిరంగ సభకు అలంపూర్ గద్వాల,వనపర్తి, మూడు నియోజకవర్గాల నుండి కార్యకర్తలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూసుకోవాలని సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యువనేత రాహుల్ గాంధీ హాజరు కానున్నట్లు

ఎర్రవల్లి చౌరస్తాలో సిఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

ఈ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాధ్యతగాతీసుకోని భూతఅధ్యక్షులు,కార్యకర్తలు సమన్వయంతో విజయ వంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచిం చారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ మాణిక్య రెడ్డి. అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జోగుల రవి మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,ఎంపిటిసి నీలి లక్ష్మి శ్రీనివాసులు జయ చంద్రారెడ్డి మధు నాయుడు,సిరాజ్ అహ్మద్,ఇలియాన్ పాల్గొన్నారు.

శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీసు కవాతు

ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్

మాగనూరు,మే 02 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడానికి పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై మురళి తెలిపారు. మాగనూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మందిపల్లి, గజరందొడ్డి గ్రామాలలో ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు శుక్రవారం సాయంత్రం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకునే విధం గా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయుధ పోలీస్

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగు తుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, ఐటిబిపి కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

కల్వకుర్తిటౌన్, మే 02 ప్రభాతవార్త: తెలంగాణ ఇంటర్ బోర్డు కమిషనర్ శృతి ఓఝా ఆదేశాలతో నాగర్‌కర్నూల్ జిల్లా డీఐఈఓ వెంకటరమణ సూచనల మేరకు ఇంటర్మీడియట్ ఫలితాల్లో వివిధ సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని కల్వ కుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పేర్కొ న్నారు. కళాశాల అధ్యాపకులు మండే ఎండల్లో సైతం విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వ కళాశాలల బలోపేతంకై బాధ్యతగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియో గించుకొని మే 24 నుంచి నిర్వహించే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలి తాల్లో ఉత్తీర్ణత శాతం మరింత పెంచాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కళా

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న అధ్యాపకులు రాజేష్

శాల అధ్యాపకులు సదానందంగౌడ్, మల్లేష్, మహబూబ్‌అలీ, రాజేష్, జుబేర్, బాల్‌రాజు తదితరులు ఉన్నారు.

మోడీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్న కేంద్ర సమాచార సహాయ శాఖ మంత్రి మురుగన్

మాట్లాడుతూ భారతదేశం మరింత అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బీజేపీ పాలన రావాలన్నారు.రానున్న పార్లమెంట్‌ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసా ద్‌నుగెలిపించాలని మురగన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆర్టికల్ 370 రద్దు, అయో ధ్యలో శ్రీరాముడి ఆలయ నిర్మాణ ఘనత మోడీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారని, అలాం టి మాయ మాటలను నమ్మకంగా బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. అదే విధంగా మండల పరిధిలోని వంగూరు, రంగాపూర్,పోల్కంపల్లి, నిజాంబాద్, గాజర, ఉప్పల పహడ్, డిండిచింతపల్లి,ఉల్పర,కోనాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయ కులు పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాగి కొండల్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఖానాపురం భాస్కర్, నాయకులు అల్లే భీమయ్య, సైదులు, శ్రీధర్, బాలాజీ, మన్యనాయక్, ముఖ్య నాయులు ఉన్నారు.

నిస్పక్షపాతంగా ఎన్నికల విధుల నిర్వహణ

సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్

వందశాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలి

పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 2 ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల విధుల ను ప్రతి ఒక్కరు నిస్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిష నర్ నితేష్‌వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూ టి ఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్న ద్ధతపై నిర్వహించిన విడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలం గాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్రస్థాయి ఉన్నతధి కారులతో కలిసి పాల్గొనగా, మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాహో భూటియా, వ్యయ పరిశీలకులు వరుణ్‌గంగ స్వామితో కలిసి ఈ విడియో సమావేశంలో పాల్గొన్నారు.సీనియర్ డిప్యూటిఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్ మాట్లా డుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వ హించాలని, అందరిని సమానంగా చూడాలని ఎవరిపట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్లు ఎఫ్ఎల్సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్ప నిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకా శం కల్పించాలని, హోమ్‌ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్‌సభ ఎన్నికలపోలింగ్ కంటే ముందుగానే వందశాతం ఓటర్ సమాచార స్లిప్పు లు ప్రతి ఒక్క ఓటరుకు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నా రు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్‌పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవస రమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయ వంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవిఎం యంత్రాలు పని చేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట

ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, విడియో సర్వేలెన్స్,అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమ త్తంగా ఉంటూ మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటి కప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు. విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మహబూబ్‌నగర్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 54 శాతం ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసు కున్నామని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం, ప్రభావం లేకుండా అప్ర మత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజిల్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు న్నామని, జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్న ద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎన్నిక సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాహో భూటియా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నామినేషన్ల దాఖలు చివరి రోజు నుండి స్క్రూటిని, ఉపసంహరణ, ఉపసంహరణ తరువాత పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలు ఎన్నికల వ్యయ పరిశీలన రిజిస్టర్‌ల నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్‌గంగ స్వామి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎంసిసి, ఎస్ఎస్టి, వివిటి, వివిటి అన్ని టీమ్‌లు పని చేస్తున్నట్లు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల వ్యయం రిజిస్టర్‌లు మొదటి వ్యయ పరిశీ లన పూర్తిచేసినట్లు తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పి హర్షవర్ధన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవిఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు,మద్యం ప్రభావం ఉండకుండా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తు న్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు.

గంట సమయం పొడిగింపు

ఎండల దృష్ట్యా పోలింగ్ సమయం సాయంత్రం 6 గం.ల వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర ఎన్నికల సంఘం

మహబూబ్‌నగర్ బ్యూరో,మే02 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పార్ల మెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని గంటపాటు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసిన్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను ఈనెల 13న ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు నిర్వహించా ల్సిందిగా గతంలో ఎన్నికల సంఘం ఆదేశించిందని, అయితే ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని మరో గంట పొడిగించాల్సిందిగా రాజకీయ పార్టీలు కోరిన నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అందువల్ల లోక్‌సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు ముఖ్యంగా జిల్లా ఓటర్లు, ప్రజలు ఈవిషయాన్ని గమనించి మే13న ఉయం 7 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు నిర్వహించే పోలింగ్‌లో ఓటర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఆయన కోరారు.

సూక్ష్మ పరిశీలకులు మైక్రో అబ్జర్వర్ల రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

గద్వాల ప్రతినిధి మే2 ప్రభాతవార్త: మే 13న జరిగే పార్లమెంట్ ఎన్ని కలలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీల కులు రుచేశ్ జైవన్షి ఆధ్వర్యంలో వనపర్తి ఐ.డి.ఒ.సిలోని ఎన్.ఐ.సి కేంద్రంలో వనపర్తి,గద్వాల జిల్లాలకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్‌ల ను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, గద్వాల అ

హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నంగునూర్, మే 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, నాయకులు పలువురు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిద్దిపేట నియోజకవర్గం పార్థ మెంటు ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. మండలంలో బిఆర్ఎస్ నాయకత్వంపై విసుగు చెంది అసంతృప్తితోఉన్న కొంతమంది తాజా మాజీ సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మరికొంత మంది బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. పార్టీలో చేరినవారిలో గట్లమల్యాల తాజా మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కర్ణకంటి రవీంద్రాచారి, బద్దిపడగ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తడిసిన కొండల్‌రెడ్డి, బిజెపికి చెందిన కిష్టయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ గ్రామానికి చెందిన గూడెపు కనకయ్య, వెంకటాపూర్‌కు చెందిన రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, తిమ్మాయిపల్లికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిఆర్ఎస్ నేతలు

మునివల్లి, మే 2, ప్రభాతవార్త: మండలంలోని తక్కడపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయింది. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులను మంత్రి దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు మంగలి చంద్రయ్యతోపాటు గ్రామ అధ్యక్షుడు జురిరి వీరేశం, గురువీర్, మాలిపటేల్ రాజు మాజీ సర్పంచ్ గొల్ల చంద్రయ్య, 100మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిపోయారు.

బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



వచనపాటిల్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ నేతలు

ఝరాసంగం, మే 2, ప్రభాతవార్త: మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు గురువారం జహీరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ కోడలు వచనపాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఝరాసంగంలో ఎంపిటిసిసభ్యురాలు రజినిప్రియ సంతోష్‌పాటిల్ నివాసం వద్ద పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి చేరిన బిఆర్ఎస్ నేతలకు వచన పాటిల్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు ఉమాకాంత్ పాటిల్, విజయేందర్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, బసవరాజ్ పాటిల్, శ్రావణ్‌సింగ్, జగదీష్ పాటిల్, లక్ష్మయ్య, సంగన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్, మే 2, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగిన శుభకార్యాల్లో నారాయణఖేడ్ మాజీ ఎమెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. మనూర్ మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అనంత్‌సాగర్‌లో గ్రామానికి చెందిన నరసింహులు యాదవ్ కుమార్తె నూతనవస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శంకరంపేట్(ఎ) మండలంలోని గోవిపి వెంకటాపురంగ్రామంలో శివయ్య కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు ఎంపిపి అధ్యక్షులు జంగం శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు నవాబ్, నాయకులు సురేష్‌గౌడ్, అంజయ్య, అంజాగౌడ్, మల్గొండ, ర్యకాల గోపాల, లక్ష్మయ్య, అశోక్, మల్లేశం పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నేత

బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకునికి కండువా కప్పుతున్న రాంరెడ్డి

మర్కుక్, మే 2 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంటలో బుధవారం రాత్రి బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బిజెపిలో చేరారు. ఆయనకు కండువా కప్పి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సింగం సత్తయ్య, రమేష్‌గుప్త, తాడూరి మహేష్‌గౌడ్, ఆర్‌కె.సింగ్, కొమురయ్య యాదవ్, కుంట సత్యం, బోయిని రాజు, సిహెచ్.రాజు, గోపాల్, మధు, మహేందర్, వెంకటేష్, నర్సింలు, ఆంజనేయులు, మల్లేశం, రాములు, బాలరాజు, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మకు బృహస్పతి వానరే పూజలు

మనూర్, మే 2, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ గ్రామంలోని నల్లపోచమ్మ తల్లికి గురువారం బృహస్పతి వానరే నవమి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు నాగయ్యస్వామి సిద్దుస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి గురువారం ప్రత్యేక వారంగా కొలుస్తూ ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు, హత్నూర గ్రామస్థులు

హత్నూర మే 2, ప్రభాతవార్త:
హత్నూరలోని (గణేష్ మెటల్ ఇండస్ట్రీస్) కంకర క్రషర్, మైనింగ్ మాఫియాపై ఆగడాలను అరికట్టాలని, అక్రమమైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హత్నూరతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు సంయుక్తంగా కలిసి గురువారం హత్నూర తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. హత్నూర గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 116లో సంబంధిత కంకర క్రషర్ యాజమాన్యానికి గతంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కేటాయిస్తే, అనుమతులకు మించి 25 ఎకరాలలో మైనింగ్ పనులు చేపడుతూ కంకరను తరలించారని గ్రామస్థులు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ చేపట్టడంతో పాటు ఎక్కువ లోతు, గోతులను తవ్వడం జరిగిందని చెప్పారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ చేయడంతో సమీపంలోని మల్లన్న దేవాలయం మల్లన్న కుంట పూర్తిగా ధ్వంసం అయ్యాయని, సమీపంలోని హత్నూర, బ్రాహ్మణగూడెం, నాగులదేవులపల్లి గ్రామాల్లోని ఇళ్ల గోడలు బీటలు వారుతున్నాయని, వ్యవసాయ బోరుబావులు ధ్వంసం అయ్యాయని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, తవ్వకాలు సాగించిన (గణేష్ మెటల్ ఇండస్ట్రీస్) కంకరి క్రషర్ యాజమాన్యం దోపిడిపై విచారణ జరిపించి, అక్రమంగా ప్రభుత్వ వనరులను కొల్లగొట్టిన వాటికి లెక్కించి, రికవరీ చేయాలని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డిమాండ్ చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు వీరస్వామిగౌడ్, అకుల కిష్టయ్య, నాగప్రభుగౌడ్, నరేందర్, దుర్గేశ్వర్‌రెడ్డి, యాదగిరి, పెంటేష్, నల్లోల్ల పెంటయ్య, శంకర్, మధు, ప్రవీన్‌గౌడ్,నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన తర్వాత మాట్లాడుతున్న పార్టీల నేతలు, గ్రామస్థులు

బస్సు యాత్రలో మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

సంక్షేమాన్ని వదిలిన మోడీని గద్దె దించాలి

-మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

జహీరాబాద్, మే 2, ప్రభాతవార్త: సంక్షేమాన్ని వదలి విద్వేషాలు రెచ్చ గొడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ జాగో, టిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సాగుతున్న ఓటర్ల చైతన్య బస్సు యాత్ర గురువారం జహీరాబాద్ పట్టణానికి చేరుకుంది. ఉదయం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో మార్నింగ్ వాకర్స్‌తో, అడ్డ కూలీలతో బస్టాండ్ వద్ద కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో 12 లక్షల కోట్ల రూపాయలను వసూలు చేసి రాష్ట్రానికి నిధులు ఖర్చుచేయలేదన్నారు. 16లక్షల కోట్లను ఆదాని, అంబానీలకు దోచిపెట్టారన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌లను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నారని మండి పడ్డారు. బసిల జనగణన చేపట్టడం లేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు కె లక్ష్మీనారాయణ, పద్మజాషా, డిబిఎఫ్ శంకర్, జెవి చలపతిరావు, గోవర్ధన్ రాయ్, జనార్ధన్, పులి కల్పన, నిర్మల, స్వరూప, మాసుద్, సురేష్ తదితరులు ఉన్నారు. బస్సు యాత్రలోమురళి మాట్లాడుతూ గత పదేళ్లుగా అభివృద్ధిని విస్మరించి కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీకి తగు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

కోనాపూర్ సాసైటీలో....

దుర్వినియోగమైన నిధులను రైతులకు ఇప్పించాలి

టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ డిమాండ్

రామాయంపేట, మే 2, ప్రభాతవార్త : మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఉన్న వ్యవసాయ సొసైటీలో అప్పట్లో దుర్వినియోగమైన రెండు కోట్ల 26 లక్షల రూపాయల నిధులను అధికారులు వెంటనే రైతులకు ఇప్పించాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనాపూర్ వ్యవసాయ సొసైటీలో 2020-21 సంవత్సరంలో జరిగినటువంటి కుంభకోణం రెండు కోట్ల 26 లక్షల పైచిలుకు నిధులు దుర్వినియోగం జరిగినట్లు అధికారులు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నిధులను దుర్వినియోగం చేసిన అప్పటి సొసైటీ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి, సీఈఓ గోపాల్‌రెడ్డిపై కోపరేటివ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు. కోనాపూర్ సొసైటీ రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెండు కోట్ల 26 లక్షల రూపాయలు దుర్వినియోగంపై అధికారులు యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టి, రైతులకు డబ్బులను ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. డబ్బులు ఇప్పించని యెడల రైతులతో ధర్నా, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు, ఎంపిటీసీ నాగులు, ఓబీసీ సెల్ జిల్లా కన్వీనర్ విప్లవకుమార్, మెదక్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు జహీరుద్దీన్, కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్దరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం సత్యం, మేగమ్మగారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్

మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పడం సరికాదు

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ

కొల్చారం, మే 2 ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దాడి నరేష్‌లు మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పడం, భారతదేశానికి రక్షణ కవచంగా ఉన్న రాజ్యాంగాన్ని మార్చడం సరికాదని మాల మహానాడు ఆధ్వర్యంలో వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్, నర్సాపూర్ మండల అధ్యక్షులు గోవు యాదగిరి, మాల మహానాడు నాయకులు కేశవులు, లక్ష్మణ్, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సీమ హనుమాన్ ఆలయంలో జాగరణ భజనలు

సిర్గాపూర్, మే 2, ప్రభాతవార్త:

సీమ ఆంజనేయస్వామి ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు

మండల పరిధిలోని ఉజలంపాడ్ శివారు లో నూతనంగా నిర్మించిన సీమ హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ పస్తాహ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి సాంప్రదాయ జాగరణ భజనలు చేశారు. ఈ సందర్భంగా ఏకాంబకు చెందిన అవధూత మహారాజ్ వార్కారి భజనలు, సంకీర్తనలుచేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆద్యాత్మిక విషయాలను వివరించారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులుపెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.

సీమ ఆంజనేయ విగ్రహ పునఃప్రతిష్టాపన...

మండలపరిధిలోని ఉజలంపాడ గ్రామ శివారులోని సీమ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామభక్తులు ఆంజనేయస్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు బుధవారం నేత్రపర్వంగా కొనసాగాయి. అంతర్గాం గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి కరణ్ భారతి మహారాజ్ నేతృత్వంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయంలో పూర్ణాహుతి, వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నగేష్ శెట్కార్

సిర్గాపూర్, మే 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్న ముబారక్‌పూర్ గ్రామంలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నగేష్ శెట్కార్ పాల్గొన్నారు. ముబారక్‌పూర్ గ్రామానికిచెందిన ఏర్రోళ్ల శరణప్ప కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శరణప్ప కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నగేష్ శెట్కార్‌తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పాటిల్, నాయకులు మధు తదితరులు ఉన్నారు.

కష్టపడితే విజయం మనదే : పోగుల రాజు

చిన్నశంకరంపేట, మే 2,ప్రభాతవార్త: ప్రతి కార్యకర్త కష్టపడి చేయాలని అప్పుడే విజయం సాధిస్తామని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. గురువారం మండల పరిధి మిర్జాపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. ఈ సందర్భంగా బిజెపి అమలు చేసిన కర పత్రాన్ని ఆయన కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, నాగరాజు, మూర్తి శంకర్, యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

దళిత సంఘాల ఐక్యకార్యాచరణ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం

సిద్దిపేట రూరల్, మే 2, ప్రభాతవార్త:
మనిషిని మనిషిగా చూడకుండా నిరాకరించిన మనువాదాన్ని ఓడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దళిత సంఘాల ఐక్యకార్యాచరణ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగాన్ని రక్షించే పార్టీలకు మాత్రమే ఓటు వేయాలని రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడిద్దామన్నారు. దేశ వ్యాప్తంగా దళిత, గిరిజనులపై అనేక దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాజ్యాంగ రక్షణ ప్రచారోద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్య, ఉద్యోగం, ఆస్తులు, సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసింద న్నారు. ప్రజా సంఘాల నాయకులు జగన్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్తయ్య తదితరులు మాట్లాడారు. సదస్సులో బీడ రాయుడు, పల్లె టూరి ప్రసాద్, కోదాటి శ్రీనివాస్, రవిబాబు, కాశపాక రాజేందర్, బీమ్‌రావ్, ప్రశాంత్, నవీన్‌గౌడ్, కామన్ నగేష్, జంగిరపుఉ ఎల్లేష్, శ్రీనివాస్ యాదవ్, రాజలింగం, శ్రీనివాస్, చింతల మల్లేశం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రం

బేతాళ స్వామికి జాతర పార్టీ బండ్లు తిరుగుతున్న దృశ్యం

ముగిసిన బేతాళ స్వామి జాతర ఉత్సవాలు

-వేలాదిగా బేతాళుడిని దర్శించుకున్న భక్తులు

అల్లాదుర్గం, మే 2, ప్రభాతవార్త: మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీ బేతాళస్వామి జాతర ఉత్సవాలు గురువారంతో ఘనంగాముగిసాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా నిత్యం గ్రామంలోని గ్రామ దేవతలకు బోనాలు నిర్వహించి రథాలను ఊరేగించారు. జాతర ముగింపును పురస్కరించుకుని గురువారం ఉదయం 8 గంటలకు పాచిబండ్లు కార్యక్రమంతో బేతాళ స్వామి జాతర ముగింపును ముగించారు. జాతర ఉత్సవాలను తిలకించేందుకు ఆయా ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలిపచ్చి స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. పాచిబండ్లన అందంగా ముస్తాబుచేసి ప్రతి బండిముందు డోలు వాయిద్యాలతో, పోతురాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలో జారత సందడిగా మారింది. బేతాళ ఆలయం చుట్టూ అందంగా అలంకరించిన బండ్లు 5 మార్లు ప్రదక్షిణలు, పోచమ్మ ఆలయం చుట్టూ జాతర బండ్లను తిప్పడం చూపరులను ఆకట్టుకుంది. వారం రోజుల పాటు జరిగిన జాతర ఉత్సవాలను తిలకించేందుకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఉత్సవాలన తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న నేతలు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

మర్కుక్, మే 2 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఇప్పలగూడెంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధికూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధి కూలీలకు అన్నివిధాలా సౌకర్యాలు కల్పించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడంలేదన్నారు. ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు తాగునీరు,టెంట్‌ను ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ రాందాస్‌గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ ప్రసన్న సుధాకర్‌రెడ్డి, నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేసిన బిజెపి

జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్

వర్గల్, మే 2 (ప్రభాతవార్త): కేంద్రంలో అధికారం కోసం బిజెపి సర్కార్ రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. గురువారం వర్గల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని రేవంత్ సర్కార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాను సస్యశ్యామలం చేసిన బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతు లభిస్తోందని స్పష్టం చేశారు. అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే రూ. 2 లక్షల పంట రుణమాఫీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం తదితర హామీలు గుప్పించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఎద్దేవ చేశారు. గజ్వేల్ అభివృద్ధికి గత బిఆర్ఎస్ సర్కార్ రూ.170 కోట్లు మంజూరు చేయగా, ఆ పనులు రద్దు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కష్టాలకు కాంగ్రెస్ అస్తవ్యస్త విధానాలే కారణమని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంతో బీడు భూములు సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందని అన్నారు. అధికారం, డబ్బు, పదవులు పొందిన కొందరు నేతలు పార్టీ మారుతున్నారని పేర్కొన్నారు.

ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయండి : ఎమ్మెల్యే

ప్రజాప్రతినిధులు నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, మే 2 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం వేగవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార శైలిని అడిగి తెలుసుకున్నారు. బూత్‌స్థాయి సమావేశాల ద్వారా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఉదయం, సాయంత్రం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించాలని కోరారు. నాలుగేళ్లలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధిని ఓటర్లకు వివరించడంతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలని కోరారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కాటా రాజుగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని నందినిని సన్మానించిన బిజెపి నాయకులు

కొల్చారం, మే 2 ప్రభాతవార్త: కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన ఎరుకుల నందిని పదవతరగతిలో 10/10 జీపీఏ సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలవడంతో గురువారం శాలువాతో సన్మానించారు. అదేవిధంగా నందిని ఉన్నత చదువుల కోసం నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, రంగంపేట్ బూత్ అధ్యక్షులు గిరి, పోచేందర్, గంగరాజు, బీజేపీ నాయకులు గుండు నాని, వెంకట్, రవితేజ, దుర్గేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని నందినిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు